ప్రతి గడపలోనూ సంక్షేమ వెలుగులు

పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

కొయ్యూరు: ప్రతీ గడపలోనూ సంక్షేమ పథకాలు వెలుగులు విరజిల్లుతున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. సంక్షేమ పథకాలకు ఏపీ కీలకంగా మారిందని చెప్పారు. మండలంలోని రావణాపల్లి సచివాలయం పరిధిలో వై.ఎన్.పాకలు, నల్లగొండ, కొప్పుకొండ, బోయవుల, కొత్తవీధి గ్రామాల్లో గురువారం నిర్వహించిన జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 313 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల కాలంలో అనే పథకాలు రూపకల్పన చేసి అమలు చేశామన్నారు. ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పేదల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. రాష్ట్రమంతా అభివృద్ధికి రాచబాటలు వేశామన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చెప్పారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేశామన్నారు. వికేంద్రీకరణకు మారుపేరుగా రాష్ట్రం మారిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో భాగంగా నల్లగొండలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ, ట్రైకార్ డైరెక్టర్ సమర్ల సరస్వతి, ఏఎంసీ చైర్‌పర్సన్ జె.రాజులమ్మ, మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆర్.మునిలినాయుడు, సర్పంచ్‌లు జంపా రాజకుమారి, కోడా చింతల్లి, సుర్ల చంద్రరావు, రావుల సింహాచలం, కురుజు పెంటమ్మ, రీముల శ్రీను, పాట్టిక శ్రీను, రాజు, సోమన్నదొర, పీఏసీఎస్ చైర్మన్ సుమర్ల సూరిబాబు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు దోని బాబ్జీ, సోషల్ మీడియా కన్వీనర్ గాడి అచ్చిరాజు, మండల కన్వీనర్ సుధాకర్, సచివాలయ కన్వీనర్ నాగేంద్ర, వనంబాబు, శ్రీను, సావిత్రి, తిరుపతి, జగదీశ్వరి, వైస్ సర్పంచ్ భవానీ, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు నేడు శంకుస్థాపన

గంగవరం : దోనెలపల్లిలో రోడ్డు నిర్మాణ పనులకు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. పార్టీ శ్రేణులు తరలిరావాలని వారు కోరారు.

వరి దిగుబడిపై సూచనలు



రాయపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో సువర్ణ కుమారి

అడ్డతీగల: మండలం రాయపల్లిలో గురువారం పొలంబడి నిర్వహించి రైతులకు పలు అంశాలపై మండల వ్యవసాయాధికారి ఎం.సువర్ణకుమారి అవ గాహన కల్పించారు. వరి పంట దిగుబడి పెంపునకు ఆకుల కత్తిరింపు తప్పనిసరి అన్నారు. వరి పంటను ప్లాట్లుగా విభజించి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. 25 శాతం ఆకుల కత్తిరింపులో భాగంగా ఐదు వివిధ రకాల ఎత్తు ఉన్న ఆకులు సరాసరి కట్టి అందులో 25 శాతం పొడవుని చదరపు మీటరులోని ప్రతి ఆకుని తుంచాలన్నారు. మరో విధంగా కూడా 50 శాతం పొడవుని చదరపు మీటరు విస్తీర్ణంలో ఆకుని తీసుకుని ఇదే విధంగా ప్రతి ఆకుని తుంచాలన్నారు. పిలకలు కత్తిరింపులో భాగంగా చదరపు మీటరులోని అన్ని దుబ్బులలోని పిలకలు లెక్కకట్టి 10 శాతం పిలకల్లో కొన్ని దుబ్బులలో నుంచి కనుపు దగ్గర తుంచాలన్నారు. పిలకను వేరుతో పాటు తీయకుండా తొలగించే విధానాన్ని వివరించారు. వరి పొలాల్లో ఆకుముడత పురుగుని గమనించి పురుగు ఉధృతిని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆకుముడత ఆశించిన చోట క్లోరీఫైరీఫాస్ 2.5 ఎంఎల్ లీటర్ నీటిలో లేదా ఎసిఫాట్ 1.5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వీఏఎలు మౌనిక, దుర్గాభవాని రైతులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా పోటీలపై అవగాహన



సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ ప్రసాద్

గూడెంకొత్తవీధి: ఆడుదాం ఆంధ్రా పోటీలకు యువతీ, యువతులను సిద్ధం చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కోరారు. ఆయన కార్యాలయంలో గురువారం సచివాలయ సిబ్బంది, పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రాలో భాగంగా వాలీబాల్, క్రికెట్, ఖోఖో, షటిల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన వారు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. సీలేరు హెచ్‌పీ పాఠశాల, గూడెం ఏకలవ్య పాఠశాల, పెదవలస బాలుర ఆశ్రమ పాఠశాల్లో పోటీలను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొనేందుకు గ్రామ, మండల కమిటీలు నియమించనున్నట్టు తెలిపారు. పోటీలు పీడీలు, పీఈటీల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. తహసీల్దార్ ప్రసాద్, డీటీ కుమారస్వామి, ఎస్‌ఐ అప్పలసూరి, ఎంఈవోలు సత్యనారాయణ, రామన్న, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ రామణరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వంతెన పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ నీలవేణి

అనంతగిరి: మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీ జీలుగులపాడు సమీపంలోని గోస్తనీ నదిపై నిర్మాణంలో ఉన్న వంతెన పనులను ఎంపీపీ శెట్టి నీలవేణి గురువారం పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. వంతెన పూర్తయితే రెండు జిల్లాల్లో 50 గ్రామాలకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం మన్యంలోని శివారు గ్రామాల్లోని అభివృద్ధి చేస్తోందన్నారు. ఆయా గ్రామాల గిరిజనులు ప్రభుత్వానికి రుణపడి ఉన్నారని చెప్పారు.

పాఠశాల తనిఖీ

గంగవరం: కొత్తాడ ఎంపీపీ పాఠశాలను ఎంఈవో–2 టి.మల్లేశ్వరరావు, ఎమ్మార్సీ బృందం గురువారం పర్యటించారు. విద్యార్థుల హాజరు రికార్డును తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. వర్క్ బుక్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో–2 మల్లేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్‌ఎం కె.లక్ష్మి, ఉపాధ్యాయురాలు పద్మావతి, సీఆర్పీలు శివ, వరప్రసాద్, విజయ భాస్కర్, వెంకటలక్ష్మి తదితరులున్నారు.

భక్తులకు అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో భక్తులు

రాజవొమ్మంగి: స్థానిక షిర్డీసాయిబాబా మందిరంలో గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి బాబా వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చినట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ నాగార్జున

దేవీపట్నం: ఆన్‌లైన్ మోసాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దేవీపట్నం ఎస్‌ఐ కె.వి.నాగార్జున చెప్పారు. ఇందుకూరుపేట గ్రామంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లోన్ యాప్‌ల ఉచ్చులో పడవద్దన్నారు. బోగస్ ఉద్యోగాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులు సంచారం, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై తమకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

ఆత్మీయ సన్మానం



పట్టాసి శంకరరావును సన్మానిస్తున్న సచివాలయ సిబ్బంది

అనంతగిరి: మండలంలోని ఎస్.ఆర్.పురం పంచాయతీ వీఆర్వోగా విధులు నిర్వహించి ఆర్ఐగా పదోన్నతిపై బదిలీ అయిన పట్టాసి శంకరరావును సచివాలయ సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు. సర్పంచ్ సన్యాసమ్మ, సచివాలయం సిబ్బంది శాలువతో సన్మానించారు. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి



డుంబ్రిగుడలో అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో నీలిమ



పాలమామిడిలో సీమంతం నిర్వహిస్తున్న సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు

సీడీపీవో నీలిమ

డుంబ్రిగుడ: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో ఐసీడీఎస్ సీడీపీవో నీలిమ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. స్థానికంగా లభించే ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆకు కూరలు ఎక్కువగా తీసుకునే విధంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గుడ్లు, పాలు, తీసుకుని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారి ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే ప్రసవం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత లేకుండా ఉండేలా పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సూచించారు.

జి.మాడుగుల: పాలమామిడి గ్రామ సచివాలయంలో గురువారం జరిగిన పోషణ మాసోత్సాల్లో వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, ఎంపీడీవో చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరారు. సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో సీహెచ్.బాబూరావుపడాల్, సర్పంచ్‌లు ఎస్.రామకృష్ణ, కె.రాంబాబు, కొండబాబు, ఎంపీటీసీ జి.సన్యాసిదొర, జిల్లా పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అంద్రయ్య, సచివాలయ కన్వీనర్లు సూర్యప్రకాష్‌నాయుడు, ప్రశాంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, కొండమ్మ,లక్ష్మి, సత్యవతి, పద్మావతి, లక్ష్మి మణికుమారి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించండి



అరకులోయ సీఐ రుద్రశేఖర్

అరకులోయ రూరల్: అరకులోయ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో ఉన్న అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగూడ మండలాల్లో వినాయ చవితి ఉత్సవాలకు కమిటీలు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని అరకులోయ సీఐ రుద్రశేఖర్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతు ఉత్సవాల్లో ఎటువంటి కార్యక్రమలు నిర్వహించాలన్నా పోలీస్‌శాఖ అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటుకు ప్రవేట్ స్థలం అయితే భూమి యాజమని, జెరాక్స్ కాపీలు, ప్రభుత్వ స్థలంలో అయితే సంబంధిత పంచాయతీ లేక రెవెన్యూ అధికారుల నుంచి అనుమతి పత్రంతో పాటు కమిటీ సభ్యుల పేర్లు పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలన్నారు, ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రతలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ



చంటిబాబుకు పింఛన్ అందిస్తున్న మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత



రేఖపల్లిలో నూతన పింఛన్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



గుండాల నూతన పింఛన్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



రంపచోడవరంలో పింఛన్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



జీకే వీధిలో పింఛన్లను పంపిణీ చేస్తున్న సుభద్ర

రంపచోడవరం/చింతపల్లిరూరల్/గూడెం కొత్తవీధి/రాజవొమ్మంగి/ఎటపాక/వీఆర్ పురం: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం కొత్తగా మంజూరైన పింఛన్‌లను ప్రజాప్రతినిధులు గురువారం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా రంపచోడవరం మండలం ముసురుమిల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ పింఛన్లు , పథకాలు అందుతున్నాయన్నారు. సర్పంచ్ కె.రమేష్‌బాబు, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కన్వీనర్ రామకృష్ణదొర, డీఎల్‌పీవో జాన్ మిల్టన్ తదితరులు పాల్గొన్నారు. చింతపల్లిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత పింఛన్లు అందజేశారు. వైస్ సర్పంచ్ నూరుసాహెబ్, మండల పార్టీ అధ్యక్షుడు రవి, ఎంపీటీసీలు జయలక్ష్మి, ధారలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జీకేవీధిలో సర్పంచ్ సుభద్ర కొత్త పింఛన్ల పంపిణీ చేశారు. అరుణ్, చంటిబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఎటపాకలో 296 మందికి పింఛన్లు అందజేశారు. సర్పంచ్‌లు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. రాజవొమ్మంగిలోని 278 లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరైనట్టు ఎంపీడీవో యాదగిరీశ్వరరావు చెప్పారు. వీ.ఆర్.పురం మండలం రేఖపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బందం విజయలక్ష్మి, సర్పంచ్ సరోజని కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ , జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శ్రీనివాస్, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానీటరింగ్ కమిటీ సభ్యుడు బాలు, నాయకుడు సత్తిబాబు, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల్లోనూ అభివృద్ధి



గొడుగురాయిలో రోడ్డు పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన రంపచోడవరం ఎమ్మెల్యే నాగుపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

వై.రామవరం: జగనన్న ప్రభుత్వ హయాంలోనే మారుమూల గిరిజన ప్రాంత గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నాయని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. మండలంలో గురువారం నిర్వహించిన పలు లోతట్టు గ్రామాల్లో రోడ్ల నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటికే ప్రభుత్వ సేవలందుతున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం గొడుగురాయి, పులుసుమామిడి, చిన్న ఊలెంపాడు గ్రామాల్లో పర్యటించి, అక్కడి నుంచి పలు గ్రామాలకు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ మామిడి అప్పారావు, సచివాలయాల కన్వీనర్ కనకరాజు, జిల్లా కమిటీ సభ్యులు త్రిమూర్తులు, సర్పంచ్‌లు ఎం.నారాయణరావు, పి.అబ్బాయిరెడ్డి, బి.రమేష్, భారతిబాబు, బాబి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భరత్‌కుమార్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ప్రతి భాషలో మంచి నైపుణ్యం పొందాలన్నారు. హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపాల్స్ పట్టాసీ చలపతిరావు, పుష్పరాజు, అధ్యాపకులు సుందరిరాణి, గురువయ్య ,కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : హిందీ భాష దినోత్సవాన్ని స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఝాన్సీ హేన్సన్ ఆధ్వర్యంలో గురవారం ఘనంగా నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయులు చిట్టమ్మ, బంగారు సీత , ఉపాధ్యాయులు హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల బాలికలు హిందీలో జాతీయ గీతాలను ఆలపించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో పుల్లయ్య

చింతూరు/పెదబయలు: జిల్లాలో చింతూరు, పెదబయలు ప్రాంతాల్లో గురువారం వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో అధికారులు సమావేశమై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. చింతూరులో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఇంటింటికీ సర్వే ద్వారా ప్రజల ఆరోగ్యం గురించి వాకబు చేసి, వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో వెంకటరత్నం, వైద్యాధికారులు పాల్గొన్నారు. పెదబయలులో జరిగిన కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. తహసీల్దార్ కృష్ణారావు, ఈవోఆర్‌డీ నర్సింగరావు, వైద్యాధికారులు సింధూరం పడాల్, సత్యరావు, జగనన్న సురక్ష కార్యక్రమం కో–ఆర్డినేటర్ డాక్టర్ రమేష్, ఎంఈవో కృష్ణమూర్తి పాల్గొన్నారు.